క్లుప్తంగా

మున్సిపల్ కార్మికులకు పీపీఈ కిట్ల అందజేత



కార్మికులకు పీపీఈ కిట్లను అందిస్తున్న మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి

పులివెందుల టౌన్ : పట్టణంలోని స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్‌లు మున్సిపల్ కమిషనర్ రాముడుతో కలిసి సెప్టిక్ ట్యాంక్ క్లీన్ కార్మికులకు పీపీఈ కీట్లను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికులు ఆరోగ్యంగా ఉండాలంటే పీపీఈ కిట్లను ధరించాలన్నారు. సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేసిన అనంతరం ఈ కిట్లను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు పార్నపల్లె కిశోర్, ఖాదర్‌బాషా, కో ఆప్షన్ మెంబర్ చంద్రమౌళి, సచివాలయ, శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.


ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

పులివెందుల రూరల్ : ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని బీసీ సంక్షేమ శాఖ మంత్రి, కడప జిల్లా ఇన్‌చార్జి మంత్రి ఎస్.సవిత తెలిపారు. మంగళవారం కడప జిల్లా పర్యటనలో భాగంగా పులివెందులకు వచ్చారు. అనంతరం టీడీపీ కార్యాలయానికి చేరుకుని టీడీపీ నాయకులు, కార్యకర్తలతో మాట్లాడారు. అనంతరం కడపకు బయలుదేరి వెళ్లారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

ఎంపీ దృష్టికి మండల సమస్యలు

చక్రాయపేట : మండల సమస్యలను జడ్పీటీసీ సభ్యుడు శివప్రసాద్‌రెడ్డి మంగళవారం కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు. మండలంలో నెలకొన్న కరువు పరిస్థితులను వివరించి మండలాన్ని కరువు మండలంగా ప్రకటించేందుకు కృషి చేయాలని ఆయనను కోరినట్లు తెలిపారు. గ్రామాల్లో నెలకొన్న తాగునీటి ఎద్దడి, పాడి రైతుల దుస్థితి వివరించి రైతులకు న్యాయం జరిగేలా చూడాలన్నారు. ఎంపీని కలిసిన వా రిలో కల్లూరుపల్లె, గంగారపువాండ్లపల్లె ఎంపీటీసీ సభ్యులు గఫ్ఫార్, మోహన్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

అధిక విస్తీర్ణంలో కంది సాగు



సాగు చేసిన కంది పంట

ఎర్రగుంట్ల : మండల వ్యాప్తంగా కంది పంటను అధిక విస్తీర్ణంలో రైతులు సాగు చేశారని మండల వ్యవసాయ అధికారి శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు. సుమారు 1948 ఎకరాలలో కంది పంటను రైతులు సాగు చేశారన్నారు. గతేడాది కేవలం 800 ఎకరాలలో మాత్రమే సాగు చేశారన్నారు. ఈ ఏడాది కందులకు మార్కెట్‌లో మం చి ధర ఉండటంతో ఎక్కవ మంది రైతులు కంది పంట సాగుపై మొగ్గు చూపారన్నారు. ప్రస్తుతం కంది పంట ఏపుగా పెరిగిందన్నారు. పురుగులు పడకుండా రైతులు వ్యవసాయ అధికారుల సూచనల మేరకు మందులను పిచికారీ చేయాలన్నారు.

పరామర్శ

చెన్నూరు(వల్లూరు) : మండల పరిధిలోని సీ బుడ్డాయపల్లె గ్రామానికి చెందిన వైఎస్ఆర్‌సీపీ నేత మిట్టాకేశవరెడ్డి, ఆయన సతీమణి సంధ్య ఇటీవల చిన్నమాచుపల్లె వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందారు. సమాచారం అందుకున్న వైఎస్ఆర్‌సీపీ జిల్లా అధ్యక్షుడు, కమలాపురం మాజీ ఎమ్మెల్యే పీ రవీంద్రనాథరెడ్డి మంగళవారం బుడ్డాయపల్లెలోని వారి నివాసంలో వారిని పరామర్శించారు.

గండి గురుకులం 'పీఎంశ్రీ' కింద ఎంపిక

- ఖేలో ఇండియా పథకం కింద ఇన్‌డోర్ స్టేడియం నిర్మాణానికి రూ.14 కోట్లు మంజూరు
- గత ప్రభుత్వం హయాంలో సిఫారసు



గండి గురుకుల పాఠశాలలోని విశాలమైన ఆటస్థలం

చక్రాయపేట : పీఎంశ్రీ (ప్రైం మినిస్టర్ స్కూల్స్ రైజింగ్ ఆఫ్ ఇండియా)కింద ఎంపికైన పాఠశాలల్లో చక్రాయపేట మండలంలోని గండి గురుకులం బాలురు (డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకుల పాఠశాల) చోటు దక్కించు కుంది. ఈ పథకం కింద జిల్లాలోని పలు గురుకుల పాఠశాలలు, జడ్పీ హైస్కూల్‌లు ఎంపికైనప్పటికీ గండి గురుకులానికి మరింత ప్రాధాన్యత దక్కింది. పీఎంశ్రీ పథకం కింద ఎంపికైన వాటిలో ఇన్‌డోర్ స్టేడియం నిర్మాణానికి భవనాలు, ఆటస్థలం, మరుగుదొడ్లు, వంటి అన్ని రకాలైన మౌలిక వసతులు కలిగిన పాఠశాలలను గుర్తించి నివేదికలు ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వం గత రాష్ట్ర ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేసింది. దీంతో గత ప్రభుత్వం సూచించిన మేరకు ఏపీలో ఎనిమిది పాఠశాలలకు కేంద్ర ప్రభుత్వం ఇండోరియంల నిర్మాణానికి గాను ఒక్కొక్కదానికి ఖేలో ఇండియా పథకం కింద రూ.14 కోట్ల చొప్పున మంజూరు చేసింది.

ఏపీలోని ఎనిమిది గురుకులాలు ఇవే

ఇండోరియంల నిర్మాణానికి ఎంపికైన వాటిలో వైఎస్ఆర్ జిల్లా చక్రాయపేట మండలం గండిక్షేత్రంలోని బీఆర్ అంబేడ్కర్ గురుకుల పాఠశాల(బాలురు) ఒక్కటి. దీంతో పాటు శ్రీసత్యసాయి జిల్లా హిందూపురం(బాలురు) శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా పెదపావణి(బాలికలు), ఏలూరు జిల్లా పదవేగి (బాలురు), విజయనగరం జిల్లా కొప్పెర్ల(బాలురు), తిరుపతి జిల్లా చిల్లకూరు (బాలురు), ఎన్‌టీఆర్ జిల్లా కృష్ణరావు పాలెం(బాలురు), అన్నమయ్య జిల్లాలోని బురకాయల కోట (బాలికలు) జిల్లోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకుల పాఠశాలలు ఎంపియ్యాయి. ఇందుకు సంబంధించి 12-02-2024న నాటి సెక్రెటరీ డాక్టర్ మహేష్ కుమార్ రావిరాల ఎండీ ఏపీఈడబ్ల్యూఐడీసీ తోపాటు ఏపీఈడబ్ల్యూఐడీసీ ఈఈ మరియు ఆయా జిల్లాల ఏపీ ఎస్‌డబ్ల్యూఆర్‌ఈఐఎస్ కోఆర్డినేటర్లు ఆయా పాఠశాలల ప్రిన్సిపాల్‌లకు ఉత్తర్వులు జారీ చేశారు.

పలు క్రీడలకు అనుకూలంగా ఉండేలా

ఇన్‌డోర్ స్టేడియం నిర్మాణం పలు రకాల క్రీడలకు అనుకూలంగా ఉండేలా నిర్మాణాలు చేపట్టాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ముఖ్యంగా ఇన్‌డోర్ స్టేడియంలో బ్యాడ్మింటన్, వాలీబాల్, జూడో, రెజ్లింగ్, హ్యాండ్ బాల్, కబడ్డీ తదితర క్రీడలు ఆడేందుకు వీలుగా 60మీ ×40మీ₹ 12.5మీ సైజులో ఉండేలా మల్టీపర్పస్ హాల్ ఉండాలని సూచించారు.

ఎన్నికల కోడ్ రాకతో



గండి గురుకుల పాఠశాల

గత ప్రభుత్వం హయాంలోనే ఇన్‌డోర్ స్టేడియం మంజూరైనప్పటికీ వాటి నిర్మాణానికి ఎన్నికల కోడ్ అడ్డుపడింది. రూ.14 కోట్లతో ఇన్‌డోర్ స్టేడియం నిర్మించడానికి తగిన అంచనాలు సిద్ధం చేసే పనిలో అధికారులు ఉండే సమయానికి ఎన్నికల కోడ్ వచ్చింది. దీంతో ఇన్‌డోర్ స్టేడియం పని మరుగున పడింది. గత ప్రభుత్వంలో మంజూరైన ఇన్‌డోర్ స్టేడియం నిర్మాణానికి ప్రస్తుతం అధికారంలో ఉన్న తెలుగుదేశం ప్రభుత్వం స్పందిస్తే పనులు ప్రారంభించి త్వరితగతిన పూర్తి చేయవచ్చని పలువురు మేదావులు తెలుపుతున్నారు.

మండలాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్లాలి



సమావేశంలో మాట్లాడుతున్న మండల అధ్యక్షుడు రఘునాథ్‌రెడ్డి

వీరపునాయునిపల్లె : మండలాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు అధికారులు, ప్రజా ప్రతినిధులు సమష్టిగా కృషి చేయాలని మండల అధ్యక్షుడు కల్లూరు రఘునాథ్‌రెడ్డి తెలిపారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయ సభా భవనంలో జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఇళ్లను నిర్మించుకునే వారు ట్రాక్టర్లతో ఇసుకను ఉచితంగా తరలించుకోవచ్చునన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల మరమ్మతులకు జిల్లా పరిషత్ ద్వారా నిధులు విడుదల చేస్తామన్నారు. దెబ్బతిన్న వాటిని గుర్తించి తెలపాల న్నారు. అద్దె భవనాల్లో ఎన్ని కేంద్రాలు ఉన్నాయో తెలియజేయాలని అంగన్‌వాడీ సూపర్‌వైజర్‌కు సూచించారు. అంగన్‌వాడీ కేంద్రాలకు సొంత భవనాలు నిర్మించేందుకు ప్రభుత్వ స్థలాన్ని గుర్తించాలని తమసీల్దార్‌ను ఆయన కోరారు. పాపాఘ్ని నదిలో తాగునీటి సంబంధించి విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌లు దొంగలించారన్నారు. కొత్త ట్రాన్స్‌ఫార్మర్‌లను అందించేందుకు విద్యుత్ అధికారులను చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వసతి గృహాల్లోని విద్యార్థులకు నాణ్యమైన బోజనం అందించడంతో పాటు వారి ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని వసతి గృహాల నిర్వాహకులకు సూచించారు. కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి చంద్రమౌళీశ్వర్, తహసీల్దార్ లక్ష్మిదేవి, ఎస్ఐ మంజునాథ్, ఎంపీటీసీలు, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

జ్యూస్‌ల తయారీపై ప్రజలకు అవగాహన



ఆహార ఆధారిత ఉత్పత్తులపై అవగాహన కల్పిస్తున్న ఫుడ్అండ్ సైన్స్ కళాశాల విద్యార్థులు

పులివెందుల టౌన్ : మున్సిపాలిటీ పరిధిలోని బ్రాహ్మణపల్లెలో మంగళవారం ఫుడ్అండ్‌సైన్స్ కళాశాల అసోసియేట్ డీన్ మాధవ ఆధ్వర్యంలో విద్యార్థులు ఆహార పండ్ల ఉత్పత్తులు, జ్యూస్, స్క్వాష్ తయారీ విధానం, నిల్వచేసే పద్ధతుల గురించి, ఆహార ఆధారిత ఉత్పత్తులపై అవగాహన కల్పించి తయారు చేసి చూపించారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, గ్రామస్తులు, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

సొంత నిధులతో సిమెంటు ర్యాంప్



కాలువపై సిమెంటు ప్లేట్లను ఏర్పాటు చేయిస్తున్న ఎంపీటీసీ పద్మా జయరాజ్

వేంపల్లె : స్థానిక గరుగువీధిలో ఎంపీటీసీ పద్మా జయరాజ్ తన సొంత నిధులతో సిమెంటు ర్యాంపును ఏర్పాటు చేశారు. సోమవారం ఆ వీధిలోని ప్రజలు రాంపు లేకపోవడంవల్ల పాదాచారులు, వాహనదారులు చాలా ఇబ్బందులు పడుతున్నామని ఆయన దృష్టికి తీసుకొచ్చారు. ఆయన స్పందించి రోడ్డు మధ్యలో సిమెంటు ర్యాంపును ఏర్పాటు చేయించారు. ఇంకా ఏమైనా సమస్యలుంటే తమ దృష్టికి తీసుకురావాలని ప్రజలను కోరారు.

ట్రిపుల్‌ఈలో డాక్టరేట్

కడప కోటిరెడ్డి సర్కిల్ : కడప నగరానికి చెందిన బచ్చు వీణావాణికి కర్ణాటక యూనివర్సిటీ పీహెచ్‌డీ ప్రదా నం చేసింది. కడప నగరంలో నివాసముంటున్న వీణావాణి ఎంటెక్ పూర్తి చేసింది. ఇంట్లో ఉంటూనే ఎలక్ట్రిక ల్ వాహనాల మార్గదర్శనం, బ్యాటరీ మార్పిడి వ్యూహాలకు సంబంధించిన సాంకేతికత మెరుగుపరిచేందుకు 'హలిస్టిక్ అప్టిమైజేషన్'పై పరిశోధన చేసింది. ప్రొఫెసర్ డాక్టర్ దారావత్ కిషన్, సహ పర్యవేక్షకులు డాక్టర్ ఎం.వశీం అహ్మద్‌ల ఆధ్వర్యంలో నిట్ కర్ణాటక, సుత్కల్‌లోని ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్ విభాగంలో సమర్పించిన పరిశోధనలకు ఆమెకు డాక్టరేట్ దక్కింది.

మూగ జీవాల ఆకలి తీరుస్తున్న పింఛనర్లు



వానరాలకు అరటి పండ్లను అందిస్తున్న పింఛన్ దారులు జయరామిరెడ్డి, రఘునాథరెడ్డి

సింహాద్రిపురం : పింఛన్‌దారులకు ప్రభుత్వం ఇచ్చే పింఛన్ డబ్బులను ఎవరైనా నెల రోజులకు ఖర్చులకు పోనూ మిగిలిన డబ్బులను చూసీ చూసీ వాడుకుంటారు. కానీ అందుకు భిన్నంగా సింహాద్రిపురం మండల కేంద్రానికి చెందిన ఇద్దరు పింఛన్‌దారులు వారికి వచ్చే డబ్బులు వానరుల గుంపునకు ఆహారం అందించి వాటి ఆకలిని తీరుస్తున్నారు. సింహాద్రిపురానికి చెందిన పింఛన్ దారులు జయరామిరెడ్డి, రఘునాథరెడ్డిలు ప్రభుత్వం వారికిచ్చే పెన్షన్ డబ్బులను వానరులకు ఆహారంగా వినియోగిస్తూ ఖర్చు చేస్తున్నారు. గత 8 ఏళ్లుగా వీటికి ఆహారం అందిస్తున్నారు. వీరి దాతృత్వాన్ని గమనించి అరటి పండ్ల వ్యాపారస్తులు కూడా వీరికి లాభం లేకుండానే అరటిపండ్లు గెలలను అందిస్తారు.

భూ సమస్యల పరిష్కారం కోసమే గ్రామ సభలు



మాట్లాడుతున్న తహసీల్దార్ రామచంద్రుడు

తొండూరు : భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం రెవెన్యూ గ్రామ సభలు నిర్వహిస్తోందని, రైతులు వాటిని వినియోగించుకోవాలని తహసీల్దార్ రామచంద్రుడు తెలిపారు. మంగళవారం మండలంలోని సైదాపురం గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద గ్రామ సర్పంచ్ ఓబుల్‌రెడ్డి అధ్యక్షతన రెవెన్యూ గ్రామ సభ నిర్వహించారు. భూ సర్వేలో లోపాలు ఉన్నట్లయితే రైతులు దరఖాస్తులు చేసుకోవాలని, వాటిని త్వరితగతిన పరిష్కరిస్తామన్నారు. ఈ గ్రామ సభలో వివిధ సమస్యలపై రైతుల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. కార్యక్రమంలో రీసర్వే డిప్యూటీ తహసీల్దార్ రాజేశ్వరి, మండల సర్వేయర్ రాఘవేంద్ర, ఆర్ఐ ఏసోబు, వీఆర్ఓ పుల్లయ్య, రెవెన్యూ అధికారులు, వీఆర్వోలు, సచివాలయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

అక్రమ ఇసుక తరలింపును ఆపాలని వినతి



జిల్లా ఇన్‌చార్జి మంత్రి ఎస్.సవితకు వినతిపత్రం అందజేస్తున్న రైతులు, ప్రజలు

వేంపల్లె : వేంపల్లె పాపాఘ్ని నది నుండి అక్రమ ఇసుక తరలింపును ఆపాలని కడప జిల్లా ఇన్‌చార్జి మంత్రి సవితకు రైతులు, ప్రజలు వినతిపత్రం అందజేశారు. మంగళవారం ఆమె కడప పర్యటనలో భాగంగా వేంపల్లెకు వచ్చారు. ఈ సందర్భంగా రైతులు, ప్రజలు కలసి మాట్లాడుతూ పాపాఘ్ని నదిలో అనుమతులు లేకుండా యథేచ్ఛగా ఇసుకను తరలిస్తున్నారని తక్షణమే ఆపి వేయించాలని కోరారు. ముఖ్యంగా నదిలో ఇసుక రవాణా చేస్తున్న ప్రాంత సమీపంలో వ్యవసాయ భూములు, 21 గ్రామాలకు తాగునీరు అందించే బోర్లు ఉన్నాయని మంత్రికి వెల్లడించారు. కానీ కొందరు ఇసుకాసురులు ఇష్టారాజ్యంగా ఇసుకను వేరే ప్రాంతాల్లో డంప్ చేసుకుని లక్షలాది రూపాయలు సొమ్ము చేసుకుంటున్నారని తెలిపారు. అందుకు ఆమె సానుకూలంగా స్పందించి ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం ప్రభుత్వం ఉచిత ఇసుక హామీని ప్రారంభించిందని.. కానీ దీన్ని అదునుగా చేసుకుని కొందరు ప క్కదారి పట్టిస్తున్నారన్నారు. ప్రజల అవసరాలకు మాత్రమే వినియోగించుకోవాలని కానీ, దుర్వినియోగం చేసుకోకూడదని సూచించారు. ఈ విషయంపై ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి రైతులకు ఇబ్బందులు లేకుండా చూస్తానని ఆమె హామీ ఇచ్చారు. మీకు దగ్గరలో ఉన్న ఇసుక రీచ్‌ల వద్దనే ఉచిత ఇసు కను తీసుకెళ్లి సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

అవగాహనతో నడుచుకుంటే ఉజ్వల భవిష్యత్



పాఠశాల విద్యార్థినులతో ఐసీడీఎస్ సీడీపీఓ

పులివెందుల రూరల్ : పిల్లలు అవగాహనతో నడుచుకుంటే ఉజ్వల భవిష్యత్‌కు బాటలు వేసిన వారవుతారని ఐసీడీఎస్ సీడీపీఓ శ్రీలత తెలిపారు. మంగళవారం పులివెందుల, నల్లపురెడ్డిపల్లె ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో మహిళా శిశు సంక్షేమ శాఖ, జిల్లా బాలల పరిరక్షణ విభాగం సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. కౌమార దశలో ఉన్న పిల్లలు ఏ పని చేసినప్పటికీ ఆలోచించి తొందరపాటు నిర్ణయాలు తీసుకోకుండా జాగ్రత్త పడాలన్నారు. మంచి, చెడులను గ్రహిస్తూ అవగాహనతో నడుచుకున్నప్పుడే వారి ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసిన వారవుతారన్నారు. విద్యార్థినులకు బాలల న్యాయ చట్టం, ఫోక్సో చట్టం, చైల్డ్ హెల్ప్‌లైన్ నెంబర్ 1098తోపాటు పిల్లలు ఎదుర్కొంటున్న సమస్యలు, వాటి బారినపడకుడా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. అంగన్‌వాడీ సూపర్‌వైజర్ మాబున్నీ, పాఠశాల హెడ్మాస్టర్ కమలనాథశర్మ, అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

మహిళల భద్రతపై అవగాహన సదస్సు

వేంపల్లె : స్థానిక వైఎస్సార్ వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం ప్రిన్సిపాల్ సి.యోగాంజనేయులు ఆధ్వర్యంలో ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ ఆధ్వర్యంలో మహిళల భద్రతపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ విద్యార్థినులు క్రమశిక్షణ అలవర్చుకోవాలని పలు ఉదాహరణలతో విద్యార్థినులకు వివరించారు. ఉమెన్ ఎంపవర్మెంట్ కోఆర్డినేటర్ డాక్టర్ నాగలక్ష్మిదేవి మాట్లాడుతూ మహిళలు తమ వ్యక్తిత్వం గురించి, ఉన్నతమైన మహిళలను ఆదర్శంగా తీసుకుని నేటి యువ మహిళలు ముందుకు సాగాలన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ నాగేంద్ర, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

చింతకొమ్మదిన్నె (వల్లూరు) : బాలికలు సమాజం పట్ల అవగాహన కలిగి ఉండాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు శ్రీదేవి, లక్ష్మిదేవిలు తెలిపారు. చింతకొమ్మదిన్నెలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం కిషోర వికాసం కార్యక్రమాన్ని నిర్వహించారు. బాల్య వివాహ చట్టం, ఫోక్సో చట్టం గురించి, చైల్డ్ హెల్ప్ లైన్ నంబర్ 1098 వలన ఉపయోగాలను, పిల్లలు సమాజంలో ఎదుర్కొంటున్న సమస్యలను గురించి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. 18 సంవత్సరాల లోపు పిల్లలకు మిషన్ వాత్సల్య పథకం ద్వారా అందిస్తున్న సేవలను గురించి ఐసీపీఎస్ సోషల్ వర్కర్ లక్ష్మీప్రసన్న వివరించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శోభారాణి, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.

నేత్రదానం



కార్నియాలను స్వీకరిస్తున్న నేత్ర సేకరణ సంస్థ అధ్యక్షుడు రాజు, తదితరులు

పులివెందుల రూరల్ : నేత్రదానం చేయడం ద్వారా ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించవచ్చునని నేత్ర సేకరణ సంస్థ అధ్యక్షుడు రాజు తెలిపారు. మంగళవారం వీరపునాయునిపల్లె మండలం గోనుమాకులపల్లె గ్రామానికి చెందిన నర్రెడ్డి గంగిరెడ్డి అనారోగ్యంతో మరణించడంతో ఆయన భార్య లీలావతమ్మ, కుటుంబ సభ్యులు నేత్రదానానికి అంగీకరిస్తూ నేత్ర సేకరణ సంస్థకు సమాచారం అందించడంతో వారు కార్నియాలను సేకరించి హైదరాబాద్‌లోని డాక్టర్ అగర్వాల్ నేత్రనిధికి పంపారు. కుటుంబంలోని వ్యక్తి లేదా సన్నిహితులు మరణించిన నేత్రదానంపై అవగాహన కల్పించి 9966509364, 7093204537 అనే ఫోన్ నెంబర్లకు సమాచారం ఇవ్వాలన్నారు.

Andhra Pradesh State Financial Corporation
(Incorporated under the State Financial Corporation Act, LXIII of 1951)
Plot No.E1, Phase-II, Industrial Estate, District Collector Office to RIMS Road
Kadapa-516004. (Phone No.08562-295765, Email : apsfckadapa@gmail.com)

PUBLIC NOTICE

The General Public/Financial Institutions/Banks/NBFIs are hereby informed by **M/s. Andhra Pradesh State Financial Corporation, Kadapa Branch** that, the land and buildings pertaining to **M/s. Shankar Match Industries,** Sole Proprietor: Sri Araveti Venkataramaiah S/o Venkata Swamy, Pulivendula , YSR District has sold under section 29 of SFC's Act 1951 in the year 1979 in open auction under section 29 of SFC's Act 1951, which was purchased by **Sri Kattamuri Chenna Kesava Rayudu** resident at D.No.4/122, Vysya Street, Porumamilla, YSR District. That, the purchaser has took the possession and enjoyment under due panchanama from the officials of the APSFC, subsequently the purchaser was forget the, collection of original documents on the day of taking of possession of the land & buildings belonging to **M/s. Shankar Match Industries,** Sole Proprietor: **Sri Araveti Venkataramaiah** S/o Venkata Swamy, Pulivendula from the APSFC. That, the auction purchaser Sri. Late. **Kattamuri Chenna Kesava Rayudu** was died on 23.11.2002, vide death certificate Registration No.83, date 26.11.2002 issued by Registrar (Birth & Death) Grama Panchayath, Porumamilla and his legal hires vide family member certificate (1) Kattamuri Narasimha Rao, (2) Kattamuri Sri Krishna, (3) Kattamuri Sailaja, (4) G.Santha Kumari, (5) Meda Sujatha, (6) J.Subhashini and (7) Meda Jaya Lakshmi issued by Tahsildar Porumamilla Application No.FAMC011901746934, dt:29.04.2019, claimed the return of original property documents pertaining to M/s. Shankar Match Industries, Pulivendula , YSR District.

That, subsequently **1. Sri. K. Narasimha Rao** and **2. Sri. K. Sri Krishna** sons of Late **Kattamuri Chenna Kesava Rayudu** approached the corporation for return of the original property documents more fully described below pertaining to **M/s. Shankar Match Industries,** Sole Proprietor: **Sri Araveti Venkataramaiah** S/o Venkata Swamy, Pulivendula, YSR District as they are the only absolute owners of the below mentioned property along with no objection notarized affidavits from their sisters. The Legal heirs of the absolute owner of the auction purchaser i.e **Kattamuri Chenna Kesava Rayudu** is entitled to the return of original property documents from the corporation pertaining to the below schedule property by virtue of Death cum Family member certificate. Except, 1. Sri. K. Narasimha Rao and 2. Sri. K. Sri Krishna, no one have any right or other documents for the scheduled auction sold Property. Hence, anyone having any Claim, interest, right, or known or unknown priorities, charges over the schedule property or anyone having any objection for this legal heirs and ownership may kindly intimate the undersigned in writing with supportive documents within **SEVEN DAYS** from the date of publication of this notice. Else, it will be deemed that, there are no objections and this property will be construed as having clear, valid and absolute right pertaining to **1. Sri. K. Narasimha Rao** and **2. Sri. K. Sri Krishna**, Legal heirs of Late **Kattumuri Chenna Kesava Rayudu** for receiving the original documents from the APSFC and subsequent objections, Claims if any will not be entertained/binding to us.

SCHEDULE OF PROPERTEY PROPOSE TO RETURN TO LEGAL HEIRS OF AUCTION PURCHASER

Land admeasuring Ac.0.051/2 Cents, Covered by Sy.No: 27/1, situated at Bhakarapuram Village, Yerragudipalle Panchayath, Pulivendula Mandal and SRO, YSR District bounded by **East :** Yerragudi Palle Road, **West :** Sandu Rastha, **North :** Land belongs to Me in the same number, **South:** Land belongs to Pakkerappa.

Date : 05.11.2024.
Place : Kadapa

BRANCH MANAGER
A.P. STATE FINANCIAL CORPORATION

సస్యరక్షణ చర్యలు చేపడితే అధిక దిగుబడులు

వేముల : మినుము పంటలో సస్యరక్షణ చర్యలు చేపడితే అధిక దిగుబడులు సాధించవచ్చునని మండల వ్యవసాయాధికారి చెన్నారెడ్డి తెలిపారు. మంగళవారం పెండ్లూరు గ్రామంలో రైతులకు నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రబీ సీజన్‌లో పంటల బీమాకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం విధి విధానాలను ప్రకటించిందన్నారు. ఈ సీజన్‌లో రైతులే ప్రీమియం అమౌంట్‌ను మీసేవ కేంద్రంలో కానీ, గ్రామ సచివాలయంలో డిజిటల్ అసిస్టెంట్ దగ్గర కానీ కట్టాలన్నారు. ఈ ప్రీమియం డిసెంబర్ 15వ తేదీలోపు కట్టాలన్నారు. రైతులు ఆర్ఎస్‌కే అసిస్టెంట్‌ను సంప్రదించి పంట ధృవీకరణ పత్రం, భూమి పాసుబుక్, ఆధార్ కార్డు, బ్యాంకు పాసు పుస్తకాలను తీసుకెళ్లి మీసే కేంద్రంలో సమర్పించి ప్రీమియం అమౌంట్‌ను చెల్లించాలన్నారు. రబీలో శనగ సాగులో నూతన యాజమాన్య పద్ధతులు పాటిస్తే తక్కువ ఖర్చుతో అధిక దిగుబడి సాధించవచ్చునన్నారు. అనంతరం క్షేత్ర సందర్శనలో భాగంగా మినుము పంటను పరిశీలించి ఆ పంటలో సమగ్ర సస్యరక్షణ పద్ధతులను వివరించారు. కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

జొన్నకు కత్తెర పురుగు తెగుళ్లు

జమ్మలమడుగు : రైతులు సాగుచేసిన జొన్న పంటకు కత్తెరతెగులు సోకిందని రైతులు కత్తెరపురుగు నివారణకు చర్యలు తీసుకోవాలని కృషి విజ్ఞాన శాస్త్రవేత్త డాక్టర్ కె.సాయి మహేశ్వరి తెలిపారు. మంగళవారం మండలంలోని వివిధ గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని ఏవో చంద్రశేఖర్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రబీసీజన్‌లో రైతులు సాగుచేసే శనగ పంటకు మేలైన యాజమాన్య పద్ధతులను పాటిస్తే దిగుబడి ఎక్కువగా వస్తుందన్నారు. కత్తెర పురుగు నివారణకు ఎకరాకు నాలుగు చొప్పున లింగాకర్షణ బుట్టలను అలాగే గుడ్లను నాశనం చేయటానికి ఎకరానికి ఒక లీటర్ వేప నూనె, పురుగు ఉధృతిని బట్టి క్లోరిఫైస్‌పాస్ 500ఎంఎల్ వారానికి రెండు రోజులు పిచికారి చేయాలని సూచించారు.



చక్రాయపేట : రైతులకు అవగాహణ కల్పిస్తున్న ఏడీఏ ప్రభాకరరెడ్డి

ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించాలి

పులివెందుల రూరల్ : రైతులందరూ ప్రకృతి వ్యవసాయాన్ని అనుసరించి ప్రోత్సహించాలని మండల వ్యవసాయాధికారిణి నాగలక్ష్మి తెలిపారు. మంగళవారం ఇ.కొత్తపల్లె గ్రామానికి చెందిన ప్రసాద్‌రెడ్డి అరటి పొలంలో నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. రైతులు, అధికారులతో కలిసి అరటి పంటను పరిశీలించి రసం పీలే పురుగులు, గుడ్ల నివారణ కోసం ప్రకృతి వ్యవసాయ పద్ధతి పాటించాలన్నారు. అనంతరం ప్రకృతి వ్యవసాయ మాస్టర్ భాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయాన్ని రైతులందరూ అనుసరించి పెట్టుబడి తగ్గించుకుని మంచి ఆహారాన్ని తినాలన్నారు. అనంతరం ఏటకు రైతులు వ్యవసాయ పనిముట్లు టార్పాలిన్ పట్టలు, స్ప్రేయర్లను ప్రభుత్వం సబ్సిడీ కింద అందించేలా చూడాలని కోరారు. కార్యక్రమంలో వీఏఏ హరి, తదితరులు పాల్గొన్నారు.

కత్తెర పురుగుపై అప్రమత్తంగా ఉండాలి

పెద్దముడియం : జొన్న పంటను సాగు చేస్తున్న రైతులు కత్తెర పురుగుపై అప్రమత్తంగా ఉండాలని సహాయ వ్యవసాయ సంచాలకులు సురేష్ తెలిపారు. మంగళవారం ఆయన చిన్నపసుపుల గ్రామంలో పొలంబడి కార్యక్రమంలో పాల్గొని జొన్న, మిరప పంటలు సాగు చేసిన రైతులకు పలు సూచనలు చేశారు. జొన్న పంటలో ప్రస్తుతం కత్తెర పురుగు ఆశించిందని దాని నివారణ కొరకు బారాజైట్ లేదా ఫోరేట్ గుళికలు సుడిలలో వేసుకుంటే ఫలితం ఉంటుందన్నారు. మిరప పంటలో ఆకుముడత తెగులుకు, బింగి నివారణకు పెగాసిస్ ద్రావణం నీమ్ ఆయిల్‌తో కలిసి పిచికారి చేయాలని తెలిపారు. పీఎం కిసాన్‌కు సంబంధించి ఎన్‌పీసీఐ లింక్ కాని వారు పోస్టాఫీస్‌లో ఖాతా తెరుచుకోవాలన్నారు. శనగ పంటకు ఎకరాకు రూ.486 ఇన్సూరెన్సు ప్రీమియం చెల్లించి మీసేవలో పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. ఏఓ అరుణ పాల్గొన్నారు.

విత్తన సుద్ధి తప్పని సరి

చక్రాయపేట : రైతులు పంట సాగు చేసే ముందు విత్తన సుద్ధి తప్పనిసరిగా చేయాలని పులివెందుల ఏడీఏ ప్రభాకరరెడ్డి తెలిపారు. మంగళవారం మండలంలోని తిమ్మారెడ్డిగారిపల్లెలో జరిగిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో ఆయన పాల్గొని వచ్చే రబీ సీజన్‌లో రైతులు ఏపంటలు సాగుచేయనున్నారో అడిగి తెలుసుకున్నారు. అలాగే వరి పంటను ప్రధానంగా సాగుచేస్తున్న రైతులకు సేంద్రీయ వ్యవసాయం, కాలిబాటల వల్ల కలిగే ఉపయోగాలను వివరించారు. రసాయనిక ఎరువులు, పురుగు మందుల వినియోగం వల్ల కలిగే అనర్థాలను వివరించారు. అనంతరం పంటసాగు చేసే ముందుగా రైతులు విత్తన సుద్ధి చేయాలన్నారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి నవంత్ బాబు, ఉద్యాన సహాయకుడు శ్రీకాంత్, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.